## ఎదుగుదల ఓర్వలేకే నాపై తప్పుడు ప్రచారం

**కాంగ్రెస్‌లో చేరుతున్నాననే ప్రచారాన్ని మానుకోవాలి**

**అరూరి రమేశ్ గెలుపు కోసం అహర్నిశలు పనిచేస్తా**

**వైస్ ఎంపీపీ బండా రత్నాకర్‌రెడ్డి**

హసన్‌పర్తి, నవంబర్ 7 : తన ఎదుగుదల ఓర్వలేకే తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు కొందరు చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు హసన్‌పర్తి వైస్ ఎంపీపీ బండా రత్నాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం వర్ధన్నపేట అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు మండలంలోని అనంతసాగర్‌లో ఇంటింటా ప్రచారంలో భాగంగా తన ఇంటికి వచ్చి మాట్లాడారని తెలిపారు. దీంతో కొందరు తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తనపై బురదజల్లే ప్రయత్నాలు చేయొద్దని హెచ్చరించారు. దమ్ముంటే రాజకీయంగా ఎదురుకోవాలే గాని తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోసం సైనికుడిగా పనిచేసి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలిపారు. జడ్పీటీసీ రేనుకుంట్ల సునీత, పార్టీ మండల అధ్యక్షుడు బండి రజినీకుమార్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెసరు శ్రీనివాస్‌రెడ్డి, పాక్స్ చైర్మన్ జక్కు రమేశ్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ సుభాశ్‌గౌడ్, యూత్ మండల అధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, ఆళ్ల రవీందర్ పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ రత్నాకర్‌రెడ్డి, రజనీకుమార్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జి కర్మిళ్ల బాబురావు

# సీఎం కేసీఆర్ పథకాలే శ్రీరామరక్ష

- బీఆర్‌ఎస్ గెలుపు నల్లేరు మీద నడకే..
- పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జి కర్మిళ్ల బాబురావు

పర్వతగిరి, నవంబర్ 7: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలే శ్రీరామ రక్ష అని, బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు నల్లేరుమీద నడకేనని వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జి కర్మిళ్ల బాబురావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ అని అన్నారు. సీఎం కేసీఆర్ పథకాలు అన్నివర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తారని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మోసపు హామీలను ఎవరూ నమ్మొద్దన్నారు. బీఆర్‌ఎస్‌కు హ్యాట్రిక్ విజయం అందించేలా ప్రజలు దీవించాలని కోరారు. సీల్డ్ కవర్ రాజకీయాలతో ఆరు నెలలకో సీఎంను మార్చే సంస్కృతి గల కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మొద్దని చెప్పారు. బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తే అభివృద్ధి పథకాలు కొనసాగుతాయని తెలిపారు. బుధవారం నుంచి మండలంలోని నిర్వహించే వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, ఎంపీపీ కమల పంతులు, జడ్పీటీసీ సింగ్‌లాల్, మార్కెట్ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతంగౌడ్, మండల ఎన్నికల ఇన్‌చార్జి సీపీ కొయ్యల రాజుగౌడ్, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు, నాయకులు జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రంగు రజిత, చెన్నూరి జయ, బాల్య వెంకటరాజుగౌడ్ పాల్గొన్నారు.

## క్లాస్‌మేట్స్ ఆర్థికసాయం

పర్వతగిరి, నవంబర్ 7: మండలంలోని బూరుగుమళ్లకు చెందిన నాళ్లం జయాకర్ ఇటీవల మృతిచెందగా 1996-97 బ్యాచ్ విశ్వభారతి హైస్కూల్ ఎస్సెస్సీ క్లాస్‌మేట్స్ సేకరించిన రూ.2లక్షల ఎల్ఐసీ ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండును మంగళవారం భార్య కళారాణి, కుటుంబానికి అందించారు. క్లాస్‌మేట్ కుటుంబానికి ఆర్థికసాయం అందించడంపై పలువురు అభినందించారు.



ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

## విశ్వరూపసభను విజయవంతం చేయాలి

కాశీబుగ్గ, నవంబర్ 7: ఈనెల 11న హైదరాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని మంగళవారం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ముందు హమాలీ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈర్ల కుమార్, కలకొట్ల గిరి, గగరపు మల్లన్న, కన్నూరు శేఖర్, జన్ను ప్రవీన్, మాసాని భాస్కర్, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న హమాలీ కార్మికులు

# ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ


పర్వతగిరి, నవంబర్ 7: ఎన్నికల నియమావళి, ఓటుహక్కు వినియోగంపై మంగళవారం ఐకేపీ ఆధ్వర్యంలో పర్వతగిరి ఐకేపీ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ సంఘాల కార్యకర్తలు, ప్రాజెక్టు సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. జిల్లా నోడల్ అధికారి అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ గొట్టె శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 30న జరిగే పోలింగ్‌లో ప్రతి ఓటరు బాధ్యతగా ఓటు వేయాలని కోరారు. దివ్యాంగులు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధి బారిన పడిన వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు జాతీయ ఎన్నికల కమిషన్ చాలా సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చిందని చెప్పారు. సీడీపీఓ శ్రీదేవి, అడిషనల్ నోడల్ అధికారి రంగయ్య, ఐకేపీ ఏపీఎం తోటకూరి కృష్ణమూర్తి, సీసీలు రవీందర్ రాజు, సుధాకర్, రమాదేవి, సమాఖ్య అధ్యక్షురాలు నాగమణి పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఐకేపీ సిబ్బంది



కాశీబుగ్గ: బాలాజీనగర్‌లో ప్రచారం చేస్తున్న పత్రి సుభాష్



వర్ధన్నపేట: పట్టణంలో ఇంటింటా ప్రచారం

## పీహెచ్‌సీలో విచారణ

పర్వతగిరి, నవంబర్ 7: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా ప్రాజెక్టు అధికారి పద్మశ్రీ సందర్శించారు. న్యూట్రిషన్ కిట్లలో సరుకులు మాయమైన ఘటనలో విచారణ జరిపారు. వైద్య సిబ్బంది వనజ, తదితరులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో పూర్తి వివరాలను సేకరించి డీఎంహెచ్‌వోకు నివేదిక అందిస్తామని చెప్పారు.



విచారణ చేస్తున్న ప్రాజెక్టు అధికారి పద్మశ్రీ

# బీఆర్‌ఎస్ ఇంటింటా ప్రచారం

వర్ధన్నపేట, నవంబర్ 7: బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి అరూరి రమేశ్‌ను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి పార్టీ ముద్రించిన కేసీఆర్ భరోసా కరపత్రాన్ని అందించడంతోపాటుగా తొమ్మిదిన్నర ఏండ్లుగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. ఆయా కుటుంబానికి అందిన పథకాలను గుర్తుచేసి మరోసారి బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతున్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ గ్రామాలకు వస్తున్న కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని కోరుతున్నారు. నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే అరూరి విశేషంగా కృషి చేశారని గుర్తుచేశారు. మూడోసారి గెలిపిస్తే నియోజకవర్గం మరింత ప్రగతి సాధిస్తుందని ప్రజలను కోరుతున్నారు. మంగళవారం పట్టణంలో జరిగిన ప్రచారంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎలేందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ అల్లమనేని మోహన్‌రావు, పార్టీ ముఖ్య నాయకులు ఎండీ అన్వర్, సిలువేరు రాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, 100 ఓటర్ల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.



హసన్‌పర్తి: జయగిరిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

### జయగిరిలో..

హసన్‌పర్తి: మండలంలోని జయగిరిలో ఎమ్మెల్యే అరూరి గెలుపు కోసం పార్టీ గ్రామ అధ్యక్షుడు పంజాల కుమారస్వామి మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ సర్కారు చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఎంపీపీ కేతపాక సునీత, జడ్పీటీసీ రేనుకుంట్ల సునీత వివరించారు. వైస్ ఎంపీపీ బండా రత్నాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్, పాక్స్ చైర్మన్ జక్కు రమేశ్‌గౌడ్, సర్పంచ్ బొల్లవేణి రాణీరాజు, ఎంపీటీసీ పల్లె విజయాచంద్రకుమార్, మాజీ జడ్పీటీసీ కొత్తకొంత సుభాశ్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోగుల రాజ్‌కుమార్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెసరు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు భిక్షపతి, రంజిత్, తిరుపతి, ఐలయ్య, గట్టు స్వామి, అశోక్, భిక్షపతి, వెంకటేశ్, కరుణాకర్, రాజు, కృష్ణంరాజు, సాగర్, శ్రీనివాస్, పరమేశ్వర్, సతీశ్, రాజ్‌కుమార్, రమేశ్, బాబు, కమలాకర్, పట్టు పర్వతమ్మ పాల్గొన్నారు.

### 14వ డివిజన్‌లో..

కాశీబుగ్గ: సీఎం కేసీఆర్ బీమాతో పేదలకు ధీమా కల్పించనున్నారని బీఆర్‌ఎస్ పార్టీ 14వ డివిజన్ ప్రధాన కార్యదర్శి పత్రి సుభాష్ తెలిపారు. మంగళవారం 14వ డివిజన్ బాలాజీనగర్‌లో బీఆర్‌ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోసం ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలీన గ్రామాల్లో అరూరీ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఆదరించాలని కోరారు. నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. అరూరిని అధిక మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాలని కోరారు. పత్రి రాజపోషాలు, గంధం గోవిందు, పస్తం యాదగిరి, తూర్పాటి సంపత్, పస్తం నర్సింగం, పత్రి యాకస్వామి, మోటం మొగిలి, పత్రి రాజేశ్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



కృష్ణ (ఫైల్)

హసన్‌పర్తి, నవంబర్ 7: ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన మండల కేంద్రంలో సోమవారం రాత్రి జరిగింది. సీఐ తుమ్మ గోపి కథనం ప్రకారం.. హసన్‌పర్తికి చెందిన పిట్టల కృష్ణ (25) స్థానిక వైన్స్ షాపు ముందు నుంచి రాత్రి రోడ్డు దాటుతున్నాడు. ఈ క్రమంలో కరీంనగర్ నుంచి హనుమకొండకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు అతి వేగంగా ఢీకొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మంగళవారం బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.